# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్ 28.01.2025 | 24 క్యారెట్లు 96,447.00 | కిలో వెండి 97,635.00 | 30℃ | సంపుటి:3 | సంచిక:97

www.vishalabharati.com


## గంగలో మునిగితే పేదరికం పోతుందా?

- మోడీ తప్పుడు వాగ్దానాల వలలో పడొద్దు
- మతం పేరుతో పేద ప్రజలను వంచించొద్దు
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- సనాతన వ్యతిరేక వ్యాఖ్యలంటూ బీజేపీ ఫైర్



**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

భారతీయ జనతా పార్టీ నేతలు ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో పవిత్ర స్నానాలకు పోటీ పడుతుండటంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పరోక్షంగా విసుర్లు విసిరారు. ''గంగలో మునిగితే పేదరికం పోతుందా?'' అని ప్రశ్నించారు. మధ్యప్రదేశ్‌లోని మహూ వేదికగా ''జై బాపు, జై భీమ్, జై సంవిధాన్'' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఖర్గే

..మిగతా 3 లో



## రైతులు, కూలీల ఖాతాల్లో రూ.579 కోట్లు జమ

### మొదటి రోజు 6,87,677 మందికి లబ్ధి

- 4.41 లక్షల మందికి రైతు భరోసా
- 18,180 మంది కూలీలకు రూ.10,91 కోట్ల ఆత్మీయ భరోసా
- 15,414 కుటుంబాలకు కొత్త రేషన్‌కార్డుల జారీ
- పాత కార్డుల్లో అదనంగా 1.03 లక్షల మంది చేర్పు
- 72 వేల మందికి ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు
- మిగిలిన గ్రామాల్లోనూ త్వరలో అమలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

మొదటి రోజు రాష్ట్ర ప్రభుత్వం 32 జిల్లాల్లోని 563 గ్రామాల్లో 4,41,911 మంది రైతులకు ఒక్కో ఎకరానికి తొలి విడతగా రూ.6 వేల చొప్పున పెట్టుబడి సాయం అందించింది. ఆయా గ్రామాల్లో 9,48,333 ఎకరాల విస్తీర్ణంలోని సాగుభూమికి రూ.569 కోట్లను చెల్లించింది. 26న బ్యాంకులకు సెలవు కావడంతో... 27 ఉదయం నుంచి రైతు భరోసా డబ్బులు అన్నదాతల ఖాతాల్లో జమయ్యాయి. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందించేందుకు

..మిగతా 2 లో

> “ రాష్ట్ర ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం రోజున 561 మండలాల్లో ఎంపిక చేసిన 577 గ్రామాల్లో ప్రారంభించిన నాలుగు సంక్షేమ పథకాలతో తొలిరోజు 6,87,677 మంది అర్హులకు లబ్ధి చేకూరింది. ఆయా గ్రామాల్లోని అన్నదాతలకు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఆర్థిక సాయాన్ని అప్పటికప్పుడే వారి ఖాతాల్లో జమ చేసింది. గూడులేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందించింది. ఈ మేరకు రైతు, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల కోసం ఆర్థిక శాఖ రూ.579 కోట్లు విడుదల చేసింది. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులందరికీ కొత్త రేషన్‌కార్డులను జారీ చేసింది. పాత కార్డుల్లో అదనంగా సభ్యులనూ నమోదు చేసింది.



## గద్దర్‌కు పద్మ అవార్డు బరాబర్ ఇయ్యం

- స్థాయి ఉన్నవారికే అవార్డులు
- గద్దర్ ఓ నక్సలైట్
- ఆయన భావజాలం ఏంటి..?
- బీజేపీ కార్యకర్తలను పొట్టనబెట్టుకున్నడు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

2 లో

## ఫ్రీ బస్సుకు గండం..!

### ఆర్టీసీలో సమ్మె సైరన్

- యాజమాన్యానికి ఆర్టీసీ జేఏసీ సమ్మె నోటీస్
- ప్రైవేట్ ఎలక్ట్రిక్ బస్సులను రద్దు చేయాల్సిందే
- మొత్తం 21 సమస్యల పరిష్కారానికి డిమాండ్
- ఫిబ్రవరి 9లోగా పరిష్కరించకపోతే సమ్మెలోకి



> తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యాజమాన్యానికి ఆర్టీసీ జేఏసీ సోమవారం (జనవరి 27న) సమ్మె నోటీసు ఇచ్చింది. జేఏసీ నేతలు ఆర్టీసీ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ మునిశేఖర్‌కు సమ్మె నోటీసును అందజేశారు. జేఏసీ నేతలు వస్తున్నారని తెలంగాణ ఆర్టీసీ యాజమాన్యానికి సమాచారం రావడంతో బస్ భవన్ వద్ద భారీగా పోలీసులను మోహరించారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

21 డిమాండ్లతో తమ సమ్మె నోటీసు ఇచ్చామని జేఏసీ నేతలు తెలిపారు. 15 రోజుల్లోపు యాజమాన్యం స్పందించకపోతే సమ్మె సైరన్ మోగిస్తామని జేఏసీ యూనియన్ నాయకులు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు అవుతుందని ఆర్టీసీ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకు అందరిని కలిసాం. అయినా ఏఒక్కరూ పరిష్కారం దిశగా స్పందించలేదని ఆర్టీసీ జేఏసీ చైర్మన్

..మిగతా 2 లో



## మధ్యాహ్న భోజనంలో కీలక మార్పులు

### ధరలను 50% పెంచాలి

### ఇంటర్ విద్యార్థులకూ భోజనం పెట్టాలి

- గురుకులాలు, హాస్టళ్లలో శుభ్రతను పెంచాలి
- సరుకుల కొనుగోలులో మార్పులు చేయాలి
- నాణ్యతపై వంటవారు, టీచర్లకు శిక్షణ ఇవ్వాలి
- రాష్ట్ర ప్రభుత్వానికి విద్యా కమిషన్ నివేదిక

3 లో

## సూర్యాపేటలో పరువు హత్య..

### ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్న కృష్ణ

- రాళ్లతో కొట్టి చంపిన దుండగులు..
- మా అన్నలే వెంటాడి నరికి చంపారు
- మృతుడి భార్య కృష్ణ భార్గవి ఆరోపణ..
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

సూర్యాపేట జిల్లాలో పరువు హత్య కలకలం రేపింది. మామిళ్ళగడ్డకు చెందిన వడ్లకొండ కృష్ణ అనే యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. జనగామ రహదారి నుంచి పిల్లలమర్రికి వెళ్లే కెనాల్ కట్టపై పై కృష్ణ మృతదేహం లభ్యమైంది. బండరాళ్లతో కొట్టి హత్య చేసినట్లు ఆనవాళ్లు



..మిగతా 3 లో

## రేవంత్ అపరిచితుడు

- 15 నిమిషాల్లోనే మాట మార్చాడు
- రాష్ట్రానికి ఎవరు మంచి చేసినా బీఆర్ఎస్ సంతోషిస్తుంది
- లక్షా 78వేల కోట్ల పెట్టుబడులు వస్తే సీఎంకు సన్మానం చేస్తా
- బీఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనితీరు అహ నా పెళ్లంటా సినిమాలో కోడిని వేలాడదీసి చికెన్ తినాలని చెప్పినట్లే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ విద్యార్థి విభాగం క్యాలెండర్‌ను ఆయన హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆవిష్కరించారు. వంద రోజుల్లోనే ఆరు నూరైనా 6 గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని, సీనియర్ ఎన్టీఆర్ తరహాలో డైలాగులు కొట్టారని ఆక్షేపించారు. రైతు భరోసా విషయంలో సీఎం నిన్న(జనవరి 25న) 15 నిమిషాల్లో మాట మార్చారని, అపరిచితుడు సినిమాలో రాము, రెమోలా మాట్లాడుతున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రైతు భరోసాను మార్చి 31 వరకు జమ చేస్తామని అంటున్నారని, కానీ ఏ ఏడాది అనేది చెప్పలేదని కేటీఆర్

..మిగతా 3 లో



## నాపై కేసు కొట్టేయండి

- హైకోర్టును ఆశ్రయించిన ఎంపీ ఈటల
- ఇటీవల రియల్ బ్రోకర్‌కు చెంపదెబ్బ

2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
28.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## గంగలో మునిగితే పేదరికం పోతుందా?

మొదటిపేజీ తరవాయి:మాట్లాడారు. "నరేంద్ర మోదీ తప్పుడు వాగ్దానాల వలలో పడకండి. గంగానదిలో స్నానం చేస్తే పేదరికం అంతమవుతుందా? నేను ఎవరి మనోభావాలను ప్రశ్నించడం లేదు. ఎవరికైనా అభ్యంతరకరమని అనిపిస్తే క్షమాపణ చెప్పకుంటున్నాను" అని ఖర్గే అన్నారు. అయితే తాను ఒకటి అడుగుతానని, ఒక పిల్లవాడు ఆకలితో చనిపోతే, స్కూలుకు వెళ్లలేకపోతే, కూలీలకు బకాయిలు అందకపోతే, అదే సమయంలో ఈ వ్యక్తులు వేలాది రూపాయలు ఖర్చుచేస్తూ, పవిత్ర స్నానాల పేరుతో పోటీపోటీగా మునకలు (గంగానదిలో) వేయడాన్నే తాను ప్రశ్నిస్తున్నానని చెప్పారు. "కెమెరాల్లో బాగా కనిపించేంత వరకూ వాళ్లు స్నానాలు చేస్తుంటారు" అని పరోక్షంగా బీజేపీ నేతలపై విసుర్లు విసిసారు. ఆసక్తికరంగా, హోం మంత్రి అమిత్‌షా త్రివేణి సంగమంలో సోమవారంనాడు పవిత్ర స్నానం చేశారు. భగవంతుడిని ప్రతి ఒక్కరూ నమ్మతారని, ప్రజలు ప్రతిరోజూ ఇళ్లలో పూజలు చేస్తామని, ఇంట్లో పూజ పూర్తయిన తర్వాతే మహిళలు బయటకు వెళ్తుంటారని, ఇందులో ఎలాంటి సందేహం లేదని ఖర్గే చెప్పారు. అయితే మతం పేరుతో పేద ప్రజల వంచన కూడదని, ఇలాంటి వారి వల్ల దేశానికి ఎలాంటి ప్రయోజనం చేకూరదని ఖర్గే నిశితంగా విమర్శించారు. "మోదీ, అమిత్‌షాలు చాలా పాపాలు మూటకట్టుకున్నారు. ఏడు జన్మలు ఎత్తడం కాదు, 100 జన్మలెత్తినా వాళ్లు స్వర్గానికి పోలేరు" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ సంబిత్ పాత్ర వెంటనే స్పందించారు.

## రైతులు, కూలీల ఖాతాల్లో రూ.579 కోట్లు జమ

తరువాయి భాగం

రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి శ్రీకారం చుట్టింది. మొదటి రోజున 18,180 కుటుంబాలకు మొదటి విడతగా రూ.6 వేల నగదును వారి ఖాతాల్లో జమ చేసింది. ఈ పథకానికి తొలి రోజున ఆర్థికశాఖ రూ.10.91 కోట్లు విడుదల చేసింది.

**15,414 కొత్త రేషన్ కార్డులు..**

కొత్త రేషన్‌కార్డుల కోసం ఎదురుచూసిన ప్రజల నిరీక్షణ ఫలించింది. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డుల జారీని ప్రారంభించింది. వీటితోపాటు పాత కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లను అదనంగా నమోదు చేసింది. తొలిరోజున 531 గ్రామాల్లో 15,414 కొత్త కార్డులను పంపిణీ చేసింది. వీటితో 51,912 మంది లబ్ధి పొందారు. అలాగే ఇప్పటికే ఉన్న పాతకార్డుల్లో 1,03,674 మంది సభ్యుల పేర్లను అదనంగా నమోదు చేసింది. వచ్చే నెల నుంచి వీరికి రేషన్ సరకులను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా గూడు లేని 72 వేల మంది నిరుపేదలకు తొలి రోజు ఇళ్లపత్రాలను అందజేసింది.

**త్వరలో మిగతా గ్రామాల్లోనూ అమలు**

మొదటి దశగా మండలానికి ఒక్క గ్రామంలో నాలుగు పథకాలు అందజేసిన ప్రభుత్వంలో వారం రోజుల్లో మిగతా గ్రామాల్లోనూ ప్రారంభించేందుకు కార్యాచరణ రూపొందిస్తోంది. పంట భూములకు సంబంధించిన వివరాలు సేకరణ పూర్తయిన వెంటనే రైతుల ఖాతాల్లో నిధులు జమచేయడంతో పాటు రైతు కూలీలను గుర్తించి వారి ఖాతాల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు వేయనున్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లకు పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చిన నేపథ్యంలో వాటిని మొత్తాన్ని పరిశీలించి మొదటి విడతలో లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. అలాగే రేషన్ కార్డులకు సంబంధించి వచ్చిన దరఖాస్తులలో అర్హులను గుర్తించి వారికి కార్డులు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.



## ఫ్రీ బస్సుకు గండం..!

తరువాయి భాగం

ఈదురు వెంకన్న పేర్కొన్నారు. అందుకే తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మె నోటీసు ఇవ్వాల్సి వచ్చిందన్నారు. ఇవాళ సాయంత్రం 4 గంటల సమయంలో ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని బస్ భవన్‌లో ఆపరేషన్ ఈడీ మునిశేఖర్‌కు సమ్మె నోటీసును అందజేశామని జేఏసీ చైర్మన్ తెలిపారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సెలవులపై ఉండటంతో ఈడీ మునిశేఖర్‌కు సమ్మె నోటీసు ఇచ్చినట్లు కార్మిక సంఘం నేతలు తెలిపారు. మొత్తం 21 డిమాండ్లతో సమ్మె నోటీస్ ఇచ్చామన్నారు.

ప్రధానంగా మేనిఫేస్టోలో ఇచ్చిన హామీలను అమలుచేయాలని జేఏసీ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, 2021 జీతభత్యాల సవరణ, కండక్టర్, డ్రైవర్ల ఉద్యోగ భద్రత, ఎలక్ట్రిక్ బస్సులు ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీకి ఇవ్వాలని జేఏసీ కార్మిక నేతలు కోరారు. ఎలక్ట్రిక్ బస్సులను స్వాగతిస్తున్నామని, కానీ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లడాన్ని మాత్రమే తాము వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్థిక పరమైన అంశాలను అమలుచేస్తూ, ప్రస్తుత సౌకర్యాలను కొనసాగిస్తూ ప్రభుత్వంలో విలీనం చేయాలన్నారు.

2021 వేతన సవరణ అమలుచేస్తూ, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు అమలు చేయాలని అన్నారు. 2017 వేతన సవరణ బకాయిలను చెల్లించి, రిటైర్డ్ ఉద్యోగులకు వేతన సవరణ అమలుచేయాలని విజ్ఞప్తి చేశారు. కొత్త బస్సుల కొనుగోలు ద్వారా ఆర్టీసీని అభివృద్ధి పరిచి ఆధునీకరించాలన్నారు. బ్రెడ్ విన్నర్, మెడికల్ ఇన్‌వాలిడేషన్ ఉద్యోగుల కుటుంబాలకు ఇచ్చే ఉద్యోగాలు రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలని డిమాండ్ చేశారు. అన్ని కేటగిరీలలో ఖాళీలను భర్తీచేయాలని, అర్హులకు పదోన్నతలు కల్పించాలని కోరారు.

సీసీఎస్ బకాయిలు, డీఏ బకాయిలు, యూనియన్ల ఏర్పాటు తదితర అంశాలను పరిష్కరించాలని అన్నారు. సమ్మె నోటీసు ఇచ్చినప్పటికీ యాజమాన్యం ఎప్పుడు చర్చలకు పిలిచినా తాము వెంటనే సిద్ధం అవుతామని జేఏసీ నేతలు తెలిపారు. సమ్మె జరపాలని తాము కోరుకోవడంలేదని ఇప్పటికైనా యాజమాన్యం స్పందించాలని అన్నారు. 15 రోజుల్లోపు యాజమాన్యం స్పందిచాలని డెడ్ లైన్ విధించారు. తాము అన్ని పార్టీల నేతలను, అన్ని వర్గాల వారిని కలిసి తమ సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరుతామని చెప్పారు. తాము ఇచ్చిన గడువులోపు యాజమాన్యం నుంచి స్పందన రాకుంటే సమ్మెకు కచ్చితంగా సైరన్ మోగిస్తామని స్పష్టం చేశారు.ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణను కార్పొరేట్ సంస్థలకు ఇవ్వడం, ఎలక్ట్రిక్ బస్సుల డిస్కౌంట్ పేరుతో రూ.కోట్ల ప్రజాధనాన్ని ప్రైవేటు పెట్టుబడిదారులకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ పలు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఎస్‌డబ్ల్యూసీ ఐఎన్‌టీయూసీ, ఎస్‌డబ్ల్యూసీ సీఐటీయూ ప్రధాన కార్యదర్శులు రాజిరెడ్డి, వీఎస్‌రావు గతంలోనే ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు ప్రభుత్వాలు ఆర్థిక చేయూతను అందించాలని, కార్పొరేట్ సంస్థలకు ఇస్తున్న రాయితీ, ప్రోత్సాహకాలను నేరుగా ఆర్టీసీకి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## నాపై కేసు కొట్టేయండి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ బీజేపీ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఏకశిలానగర్‌లో రియలెస్టేట్ వ్యాపారిపై రాజేందర్ దురుసుగా ప్రవర్తించాడు. వాచ్‌మెన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎంపీపై పోచారం పోలీసులు దాడి, అక్రమ నిర్బంధం తదితర అభియోగాల కింద కేసు నమోదు చేశారు. ఏకశిలానగర్‌లో సామాన్యుల భూమిని కబ్జా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, పైగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు గూండాలను, కుక్కలను పెట్టి ఏకశిలానగర్ వాసులను బెదిరిస్తున్నారన్నారు ఈటల రాజేందర్. ఈ క్రమంలోనే వారి వద్దకు వెళ్లిన సమయంలో వారి తీరు పట్ల ఆగ్రహంతో చేయి చేసుకున్నట్లు ఈటల తెలిపారు. అయితే రియాల్టీ వ్యాపారిపై దాడి నేపథ్యంలో పోచారం పోలీసులు కేసు నమోదు చేశారు. వాచ్‌మన్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో ఈటల రాజేందర్ హైకోర్టును ఆశ్రయించారు. పోచారం పీఎస్‌లో నమోదైన ఎఫ్‌ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ ఆయన పిటిషన్ దాఖలు చేశారు.





## కొండాపురం గ్రామంలో ఘనంగా రాజా రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

- హాజరైన ఎమ్మెల్యే యశస్విని రాజారెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు
- గ్రామంలో గాంధీ హస్పిటల్ వారిచే ఉచిత హెల్త్ క్యాంప్
- గ్రామస్తుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న డా. రాజేందర్ రెడ్డి
- డాక్టర్లతో మాట్లాడి ఉచితంగా మందుల పంపిణీ
- చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు
- గ్రామస్తుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన రాజా రామ్మోహన్ రెడ్డి
- అనంతరం ప్రజలతో కలిసి సహపంక్తి భోజనం
- కాంగ్రెస్ నాయకులు మాదారపు అశోక్, వంశీకృష్ణ ఆధ్వర్యంలో వేడుకల నిర్వహణ
- ఇరువురినీ ప్రత్యేకంగా అభినందించిన ఎమ్మెల్యే దంపతులు





**విశాలభారతి, పాలకుర్తి:**

పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతుల కుమారుడు, పాలకుర్తి శాసన సభ్యురాలు హనుమాండ్ల యశస్విని రెడ్డి భర్త హనుమాండ్ల రాజా రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు రాయపర్తి మండలంలోని కొండాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కొండాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు మాదారపు అశోక్, వంశీ కృష్ణ ఆధ్వర్యంలో శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు, ఉచిత హెల్త్‌క్యాంప్, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు, ఎమ్మెల్యే యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. మొదటగా తొర్రూరు పట్టణంలోని గాంధీ హాస్పిటల్ వారి సహకారంతో కొండాపురం గ్రామంలో నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంప్ కి హాజరై గ్రామ ప్రజల ఆరోగ్య పరిస్థితిని స్వయంగా పరీక్షించారు డా. రాజేందర్ రెడ్డి. హెల్త్ క్యాంపునకు వచ్చిన ప్రతి ఒక్కరి ఆరోగ్య సమస్యలను తెలుసుకొని డాక్టర్లతో మాట్లాడి వారికి కావాల్సిన మందులను అందించారు. అనంతరం చెన్నకేశవ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వేద పండితుల ఆశీర్వచనం తీసుకుని, గ్రామంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని భగవంతుడిని వేడుకున్నారు.

అనంతరం పార్టీ నాయకులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో రాజా రామ్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. తదుపరి గ్రామ ప్రజలతో కలిసి సహా పంక్తి భోజనంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు మాదారపు అశోక్, పెండ్యాల వంశీ కృష్ణతో పాటు గ్రామ కార్యకర్తలందరినీ ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాద్, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, రాయపర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, రాయపర్తి మండల మాజీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, గ్రామ పెద్దలు లక్ష్మీ కాంతారావు, చకిలేల సంపత్, రామన్న, శ్రీనివాస్, కొండాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు నరేందర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఖదీర్, ప్రధాన కార్యదర్శి రాదారపు రాజు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మధుకర్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోల రాకేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మురళి, యువ నాయకులు నూనె సుమన్, కోల అరవింద్, కనుకుంట్ల మురళి, కోల వెంకటేష్, జి.నరేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.









## గద్దర్‌కు పద్మ అవార్డు బరాబర్ ఇయ్యం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డుల విషయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అడ్డదిడ్డంగా మాట్లాడారు. గద్దర్‌కు పద్మ అవార్డు ఎలా ఇస్తామంటూ ఆయనను అవమానించేలా ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'పద్మ' అవార్డుల కోసం జాబితాను పంపేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి పంపాలని, గద్దర్‌కు ఎట్లా పద్మ అవార్డు ఇస్తామని ఆయన ప్రశ్నించారు. 'గద్దర్ ఎంత మంది బీజేపీ కార్యకర్తలను కాల్చి చంపించారో తెలియదా..?' అని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజాస్వామ్య బద్ధంగా ఆందోళన చేసిన వందల మంది బీజేపీ కార్యకర్తలను నక్సలైట్లతో కలిసి హత్య చేయించిన వ్యక్తి గద్దర్ అని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ సెంటిమెంట్‌తో ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తోందని, తెలంగాణ సెంటిమెంట్‌తో ఎవరు లాభపడ్డారో.. ఎవరు బలైపోయారో ప్రజలందరికీ అర్థమైందని అన్నారు. ఇటీవల కేంద్రం ప్రకటించిన పద్మ అవార్డుల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.తాము గోరటి వెంకన్న, గద్దర్, జయధీర్ తిరుమలరావు, చుక్కా రామయ్య, అందెశ్రీ పేర్లు సిఫార్సు చేసినా కేంద్రం పట్టించుకోలేదని రేవంత్ విమర్శించారు. ఏపీకి 5 అవార్డులు ఇచ్చారని, తెలంగాణకు నాలుగైనా ఇవ్వాల్సిందని అన్నారు. పద్మ అవార్డుల విషయంలో చూపిన వివక్షపై కేంద్రానికి లేఖ రాస్తానని సీఎం అన్నారు. సీఎం వ్యాఖ్యలపై తాజాగా బండి సంజయ్ ఈ హాట్ కామెంట్స్ చేశారు. పద్మ అవార్డులు అర్హులకే వచ్చాయని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం మంచి పేర్లు పంపితే కేంద్రం పరిశీలిస్తుందని, ఏ పేరు పడితే ఆ పేరు పంపితే పద్మ అవార్డులు ఇవ్వరని సంజయ్ అన్నారు. 'గద్దర్‌కి పద్మ అవార్డు ఎలా ఇస్తాం..? ఆయన భావజాలం ఏంటి..? బరాబర్ గద్దర్‌కు ఇవ్వం.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
28.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలకే అవార్డులా..?

**బండి సంజయ్ వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధం**
**ప్రజా యుద్ధనౌక గద్దర్ చిరస్మరణీయుడు**
**పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

విశాలభారతి, స్టేట్‌బ్యూరో:
పద్మ అవార్డులపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన కామెంట్లు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజాగాయకుడు గద్దర్ పేరు ప్రస్తావించి.. ఆయన 'బరాబర్ ఇవ్వం' అని బండి సంజయ్ చేసిన కామెంట్లపై కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. బండి కామెంట్లపై టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలకే పద్మ అవార్డులు ఇవ్వాలా? అని ప్రశ్నించారు. కేంద్రహోంశాఖా సహాయ మంత్రిగా ఉండి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరం అని అన్నారు. రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధంగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా యుద్ధ నౌకగా గద్దర్ పేరు చిరస్మరణీయమని తెలిపారు.



# ధరలను 50% పెంచాలి


విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం ధరలను 50 శాతం పెంచాలని రాష్ట్ర విద్యా కమిషన్ సర్కారుకు సిఫారసు చేసింది. అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించాలని సూచించింది. ఈ రెండు నిర్ణయాలను అమలు చేస్తే ప్రభుత్వంపై ఏడాదికి రూ.191కోట్ల అదనపు భారం పడుతుందని పేర్కొంది. ఈ మేరకు విద్యా కమిషన్ ప్రభుత్వానికి ప్రత్యేక నివేదికను సమర్పించింది. ఇటీవల ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఆహారం కలుషితమై దురదృష్టకరమైన ఘటనలు జరిగిన నేపథ్యంలో రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, సభ్యులు విశ్వేశ్వరరావు, వెంకటేశ్, జ్యోత్స్న శివారెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, హాస్టళ్లు, కేజీబీవీలు, అంగన్‌వాడీ సెంటర్లను సందర్శించి వివిధ వర్గాలతో విస్తృతంగా చర్చలు జరిపారు.

ప్రభుత్వ విద్యా సంస్థల్లో మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి ఆహార నాణ్యత, భద్రత, మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యంలో లోటుపాట్లను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికను రూపొందించారు. 'మధ్యాహ్న భోజన పథకం ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఆహార నాణ్యత, భద్రతపై సిఫారసులు' శీర్షికతో సోమవారం నివేదికను సీఎస్ శాంతికుమారికి అందజేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పెంచడానికి పలు అంశాలను ప్రస్తావించారు. మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్న స్వయం సహాయక సంఘాలకు వారం వారం చెల్లింపులు చేయాలని సూచించారు. అలాగే రాష్ట్రంలోని గురుకులాలు, హాస్టళ్లకు అవసరమైన వస్తువులు, సరుకులను ఒకే గొడుగు కింద కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ విద్యా సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టీజీఈడబ్ల్యూఐడీసీ) ద్వారా సరుకులను కొనుగోలు చేసే విధానాన్ని అమలు చేయాలని ప్రతిపాదించారు. వంటశాల, వస్తువులు నిల్వ చేసే గదులను శుభ్రంగా ఉంచాలని, భోజన నాణ్యత కోసం ఏం చేయాలనేదానిపై ప్రామాణికాలను ఖరారు చేయాలన్నారు. ఈ విషయంలో వంట మనుషులకు, టీచర్లకు శిక్షణ ఇవ్వాలని నివేదికలో పేర్కొన్నారు.

# సూర్యాపేటలో పరువు హత్య..

మొదటిపేజీ తరువాయి



కనిపిస్తున్నాయి. అయితే ప్రేమవివాహమే ఈ హత్యకు దారితీసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కృష్ణ ఆరునెలల క్రితం కృష్ణ భార్గవి అనే అమ్మాయిని ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నాడు. అయితే చెల్లెలు భార్గవి కులాంతర వివాహం చేసుకోవడం ఆమె అన్నకు ఏమాత్రం ఇష్టం లేదు. దీంతో భార్గవి సోదరుడు కృష్ణ పై కోపంతో రగిలిపోతున్నాడు. ఈ క్రమంలోనే కృష్ణ హత్యకు గురికావడం కలకలం రేపుతోంది. మరోవైపు పలు హత్య కేసుల్లో నిందితుడిగా ఉన్న కృష్ణ హఠాత్తుగా హత్యకు గురికావడం మరో అనుమానానికి తెరలేపింది. దీంతో కృష్ణది పరువు హత్యనా? లేదా పాత కక్షలే కారణమా? అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు.

**నా భర్తను చంపింది మా అన్నలే..**

కృష్ణ హత్యకు సంబంధించి అతని భార్య భార్గవి తో సంచలన విషయాలు వెల్లడించింది. కృష్ణను ప్రేమించి కులాంతర వివాహం చేసుకోవడం తమ కుటుంబ సభ్యులకు ఏమాత్రం ఇష్టం లేదని... ఈ విషయంపై పలు మార్లు తన అన్న తమను బెదిరింపులకు గురిచేశాడని తెలిపింది. ఇది పాత కక్షల వల్ల జరిగిన హత్య కాదని.. కులాంతర వివాహం చేసుకున్నందుకు మా అన్నయ్యే నా భర్తను హత్య చేయించినట్లు భార్గవి ఆరోపించింది. బైర్ మహేష్ అనే వ్యక్తితో హత్య చేయించినట్లు చెప్పింది.



# రేవంత్ అపరిచితుడు

మొదటిపేజీ తరువాయి

ఎద్దేవా చేశారు. డబ్బాలో ఓట్లు పడాలి కాబట్టే మార్చి 31 వరకు అని అంటున్నారని ఆరోపించారు. తెలంగాణలో 12,786 గ్రామ పంచాయతీలు ఉంటే పథకాలను కేవలం 612 గ్రామాల్లో మాత్రమే ఇస్తారట అని ఆక్షేపించారు. 2021 జూలై 26 తేదీన భట్టి విక్రమార్క రేషన్ కార్డులు పంపిణీ చేస్తూ ఫోటోలు దిగారని, ప్రస్తుతం బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని భట్టి అబద్ధాలు చెప్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఢిల్లీ నుంచి టూరిస్టులను (జాతీయ నాయకులు) తీసుకొచ్చి డిక్లరేషన్లు అని ఊదరగొట్టారని, ఒక్క ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి రూ. 12 వేలు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. పెట్టుబడులు తెస్తే తనకు అజీర్తి అయినట్లు హోర్డింగులు పెట్టడంపై కేటీఆర్ ఆక్షేపించారు. మహిళ పురిటి నొప్పులతో బిడ్డకు జన్మ ఇచ్చినట్లే టీఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సమితి) తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తల్లి పాత్ర పోషించిందని, కాంగ్రెస్ మాత్రం చివరకు వచ్చి మంత్రసాని పాత్ర పోషించిందని వ్యాఖ్యానించారు. తెలంగాణకు ఎవరు వచ్చి మంచిచేసినా బీఆర్ఎస్ సంతోషిస్తుందని కేటీఆర్ అన్నారు. రూ.లక్షా 78 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చినట్లు చెప్పడం కాదు, 2024 లో తెచ్చిన పెట్టుబడుల్లో ఎన్ని వచ్చాయో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మొదటి ఏడాది ఒక్క రూపాయి కూడా రాలేదు కాబట్టి ప్రజలు నమ్మడం లేదని అన్నారు. లక్షా 78 వేల కోట్ల పెట్టుబడుల ద్వారా ఎప్పుడు కంపెనీలు వస్తాయో? యువతకు ఎప్పటి వరకు ఉద్యోగాలు వస్తాయో? ప్రకటించాలని కోరారు. రెండు ఫోటోలు దిగి, ఇది వరకు ప్రకటించిన పెట్టుబడులను మళ్లీ ప్రకటించి అయోమయానికి గురి చేయడం తెలంగాణలో కుదరదని కేటీఆర్ అన్నారు. రూ.లక్షా 78 వేల కోట్ల పెట్టుబడులు వాస్తవరూపం దాల్చితే రేవంత్ రెడ్డికి సన్మానం చేస్తానని అన్నారు. జనవరి 30కి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చి 420 రోజులు అవుతోందని, గాంధీ వర్ధంతి అయినా ఆ రోజు కాంగ్రెస్ మోసాలను ఎండగడుతూ కార్యక్రమం చేద్దామని కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులందరికీ బేసిక్ స్కేల్ అమలు చేయాలి

- **ఆ తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి.**
- **డా.ఈ. ఉపేందర్, తాళ్లపల్లి వెంకటేశం**

ఓయూ,విశాలభారతి:



ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల ఎదుట తెలంగాణ స్టేట్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆదివారం రిపబ్లిక్ డే సందర్భంగా హైదరాబాద్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయడం కోసం త్వరలో యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తామని మాట్లాడడాన్ని స్వాగతిస్తున్నామని, కానీ అదే సందర్భంలో గత 20 ఏండ్లుగా యూనివర్సిటీలను నమ్ముకుని అన్ని రకాల విద్యా అర్హతలు కలిగిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కి తక్షణమే పే స్కేల్స్ ను అమలు చేసి తద్వారా ఉద్యోగ భద్రత కల్పించిన తర్వాతనే యూనివర్సిటీలలో పోస్టులను భర్తీ చేయాలని యూనివర్సిటీ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల కాంట్రాక్ట్ అధ్యాపక సంఘం కోఆర్డినేషన్ కమిటీ నాయకులు డా.ఈ. ఉపేందర్ , తాళ్లపల్లి వెంకటేశం కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వం యూనివర్సిటీలను ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేసిందని, కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల కు తగిన న్యాయం చేయలేదు కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడంలో యూనివర్సిటీలు కీలకంగా పని చేశాయని గుర్తు చేశారు. యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులకు ఈ ప్రజా ప్రభుత్వంలో తప్పకుండా న్యాయం జరగాలని తద్వారా ఉద్యోగ భద్రతతో కూడిన యూజీసీ పే స్కేల్స్ ను అమలు చేయాలని వారు కోరారు. అనేక సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో రెగ్యులర్ అధ్యాపకులతో సమానంగా వారి సేవలను అందిస్తూ సతమతమవుతున్న మా కుటుంబాల లో వెలుగు నింపిన వారవుతారని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిని కోరారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వారి మాటను నిలబెట్టుకోవాలని కోరారు.డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క మంత్రులు, శ్రీధర్ బాబు , సీతక్క, పలు సందర్భాల్లో అసెంబ్లీ సాక్షిగా విశ్వవిద్యాలయ కాంటాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని ప్రతిపక్ష స్థానంలో ఉన్నప్పుడు డిమాండ్ చేసి ఇప్పుడు వారి గురించి ప్రస్తావించకపోవడం అత్యంత బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.అన్ని అర్హతలు ఉండి విశ్వవిద్యాలయాలనే నమ్ముకుని బోధన పరిశోధన మరియు అడ్మినిస్ట్రేషన్ లో క్రియాశీలక పాత్ర పోషిస్తూ విశ్వవిద్యాలయాలను వారి బుధస్కందాలపై మోసుకొస్తున్న వారి గురించి సీఎం ప్రస్తావించకపోవడం అత్యంత విచారకరమని వాపోయారు. అనేక సంవత్సరాలు అనుభవం కలిగిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సేవలను ఇంతకాలం ఉపయోగించుకొని ఇప్పుడు వారిని విస్మరించి తగిన న్యాయం చేయకుండా ఉద్యోగ నియామకాలను చేపట్టితే త్వరలో రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలను స్తంభింప చేస్తామని ఈ సందర్భంగా కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ నాయకులు హెచ్చరించారు.సీఎం సానుకూలంగా ఉన్నప్పటికీ అధికారులు సీఎం ఆలోచనలను ఆచరణ రూపం దాల్చనివ్వకుండా పక్కదారి పట్టిస్తున్నారని తెలిపారు. విశ్వవిద్యాలయాల ప్రక్షాళన అంటే నూటికి 90% గా ఉన్న కాంట్రాక్ట్ అధ్యాపకుల జీవితాలకు భరోసా ఇవ్వటమే అని తద్వారా ఇంకా మరింత నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించ గలుగుతారని తెలిపారు. విశ్వవిద్యాలయాల్లో అన్ని రకాల విధులను నిర్వర్తిస్తూ ఈ ప్రజా ప్రభుత్వం పై పూర్తి నమ్మకంతో కొనసాగుతున్న వారిని విస్మరించడం తగదని హితవు పలికారు. ఒకవేళ రానున్న 20 రోజుల్లో వారి సమస్య పరిష్కారం కాకపోతే తప్పకుండా నిరవధిక సమ్మెను కొనసాగించి విశ్వవిద్యాలయాలను పూర్తి స్థాయిలో స్తంభింప చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈ. ఉపేందర్, తాళ్లపల్లి వెంకటేష్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ చిరంజీవి, డాక్టర్ నింగం, డాక్టర్ రామలింగం డాక్టర్ జయశ్రీ, డాక్టర్ కృష్ణ పాల్గొన్నారు.






# 6 నెలల్లో రూ.50 కోట్ల అభివృద్ధి పనులు చేశాం

- **ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటా**
- **ఇన్నాళ్లు సహకరించిన అందరికీ ధన్యవాదాలు**
- **పెద్ద అంబర్‌పేట్ మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ చామ సంపూర్ణ విజయశేఖర్ రెడ్డి**
- **మున్సిపాలిటీ పాలకవర్గ వీడ్కోలు సమావేశం**
- **హాజరైన చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు**

విశాలభారతి, పెద్ద అంబర్‌పేట్:



పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పాలకవర్గ సభ్యుల పదవీకాలం ఆదివారంతో పూర్తయింది. ఈ సందర్భంగా సోమవారం నాడు ఎస్ యన్ ఆర్ కన్వెన్షన్‌లో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పాలకవర్గ సభ్యులను కమిషనర్ రవీందర్ రెడ్డి ఘనంగా సత్కరించి వారి సేవలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు, వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.... మున్సిపాలిటీ అభివృద్ధి కోసం సహకరించిన కమిషనర్‌కు అలాగే స్థానిక కౌన్సిలర్లకు ధన్యవాదాలు తెలిపారు . హైదరాబాద్ నగరానికి అనుకొని ఉన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత ఐదేళ్ల కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. ఈ సందర్భంగా వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... తాను వైస్ చైర్ పర్సన్ గా పదవిలో ఉన్న ఆరు నెలల కాలంలోనే రూ. 50 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా తట్టి అన్నారం నుండి ట్రంక్ లైన్ నిర్మాణానికి రూ.10 కోట్ల నిధులు మంజూరు చేయడం, అలాగే పెద్ద అంబర్ పేట్ నుండి పసుమాములకు ట్రంక్ లైన్ నిర్మాణానికి మరో రూ.6 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు, అదేవిధంగా అనేక రోడ్ల నిర్మాణం, అంతర్గత మురుగు నీటి వ్యవస్థ నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. పదవిలో ఉన్నది ఆరు నెలలే అయినా పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్‌గా సేవలందించడం గర్వంగా ఉందని అన్నారు. ఈ పదవికి వీడ్కోలు పలికినా ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం తాము పని చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు గ్యారల శ్రీనివాస్ గౌడ్, చెవుల స్వప్న చిరంజీవి, మణెమ్మ రామలింగం, వద్దేపల్లి విద్యా విజయేందర్ రెడ్డి, బుర్ర అనురాధ సురేష్, పసుల రాజేందర్ ముదిరాజ్ , దండెం కృష్ణారెడ్డి, మురళీధర్ రెడ్డి, గీత వేణుగోపాల్ రెడ్డి, ఓరుగంటి సుజాత కిషన్ గౌడ్ , గీత శ్రీ రాములు, కందాడ అనుపమ సుప్రసేన రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు శంకరయ్య గౌడ్, సబితా శ్రీనివాస్ గౌడ్, అబ్దుల్ కరీం , హాజీరా బేగం సయ్యద్ పాషాతో పాటు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ఒక్కరోజే రూ.10 లక్షల కోట్లు గల్లంతు

- **స్టాక్ మార్కెట్ భారీ పతనం**
- **సెన్సెక్స్ 824 పాయింట్లు డౌన్**
- **7 నెలలకు పైగా కనిష్టానికి సూచీ**
- **మార్కెట్లకు ట్రంప్ టారిఫ్‌ల భయం**

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

భారత స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాలతో ప్రారంభమయ్యాయి. అమెరికా అధ్యక్షుడు ప్రకటించిన టారిఫ్ ల భయంతో మార్కెట్లలో గందరగోళ పరిస్థితి నెలకొంది. దేశీయ మార్కెట్లు సోమవారం భారీ నష్టాలతో ప్రారంభం అయ్యాయి. కొలంబియా దిగుమతులపై 25శాతం సుంకాన్ని విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లో గందరగోళం నెలకొంది. అమెరికాలో ఉన్న అక్రమ వలసదారులపై వారి స్వదేశానికి సైనిక విమానాలను దేశంలో దిగడానికి కొలంబియా నిరాకరించింది. దీంతో ట్రంప్ ఈ చర్యలకు దిగారు. అమెరికా కొలంబియా మధ్య వాణిజ్యం తక్కువే అయినా..మెక్సికో, యూరప్, కెనడా, చైనా వంటి ఇతర వాణిజ్య భాగస్వాములపైనా ఈ టారిఫ్ చిక్కులు ఎలా ఉంటాయనేది భయం మదుపర్లలో నెలకొంది. అంతేకాదు కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనలు ఆశించిన మేర ఉండకపోవచ్చన్న భావనలకు తోడు, కార్పొరేట్ సంస్థలు ఆర్థిక ఫలితాల్లో అంతగా రాణించకపోవడం కూడా ఈ నష్టాలకు కారణం అని "అనిపిస్తోంది.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

మంగళవారం,
28.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## లారీ ఢీకొని వ్యక్తి మృతి




ఎల్కతుర్తి, విశాలభారతి:

మండలంలోని కోతులనడుమ హైవే రోడ్డుపై లారీ ఢీకొని సురారం గ్రామానికి చెందిన బచ్చు రాజేశ్వర్ రావు (59) అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.



## ఎంపిడిఓను అభినందించిన కాంగ్రెస్ నాయకులు

బాల్కొండ,విశాలభారతి:

గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో ఉత్తమ మండల పరిషత్ అభివృద్ధి అధికారి పురస్కారాన్ని భీమ్‌గల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగుల సంతోష్ కుమార్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చేతులు మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో సన్మానించి, అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొదిరే స్వామి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంటా రమేష్,పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య,ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనంతరావు, ఎస్టి సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్,బీసీ సెల్ అధ్యక్షుడు కోరాడి రాజు,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## వేల గొంతుకలు, లక్ష డప్పు చప్పుళ్ళను విజయవంతం చేయాలి

- మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ రావడం పట్ల హర్షం

భీమదేవరపల్లి, విశాలభారతి:

ఫిబ్రవరి 7 న, హైదరాబాద్ లో నిర్వహించే వేల గొంతుకలు, లక్ష డప్పు చప్పుళ్ళ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికై సోమవారం ముల్కనూర్ లో దళిత నాయకులు ఇంటింటికి తోచినంత విరాళాల సేకరణను చేపట్టారు. రిజర్వేషన్లకు అనుకూలంగా జరిగే ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి ప్రతి ఇంటి నుంచి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రెస్ కొమరయ్య, మాడుగుల అశోక్, మాడుగుల గోపి, ఎల్తూరి ప్రేమ రాజ్, మాడుగుల తిరుపతి, స్వామి, వేణు, రాజు, శంకర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికే కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- రైతుల ఖాతాలో జమ అవుతున్న రైతు భరోసా అమౌంట్
- తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి



తుంగతుర్తి, విశాలభారతి:

ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం పాటుపడిందని ఇచ్చిన హామీలలో భాగంగా జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవం నుంచి రైతుల ఖాతాలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించిన డబ్బులను జమ చేస్తామని పేర్కొన్న రేవంత్ సర్కార్ ఇచ్చిన మాట ప్రకారమే సోమవారం నుంచి రైతు ఖాతాల్లో రైతు భరోసా డబ్బులను జమ చేస్తుందన్నారు.ఇందుకు సంబంధించి రైతన్నల ఖాతాల్లో డబ్బులు జమ అయినట్లు మెసేజ్లు వస్తుండడంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని అనారు. బిఆర్ఎస్ చేసిన అప్పుకు సంబంధించి నెల నెల వడ్డీ చెల్లిస్తూనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోపక్క రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పాటుబడి ఉందని ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు.



## మండల పరిషత్‌ని తనిఖీ చేసిన జడ్పీ సీఈవో

- పారిశుద్ధ్యం,తాగునీరు , గ్రామ పంచాయతీలలో అవసరమైన సేవల గురించి చర్చ
- జడ్పీసీఈవో కృష్ణారెడ్డి

ఇబ్రహీంపట్నం,విశాలభారతి

జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి సోమవారం యాచారం మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంపీడీవో నరేందర్ రెడ్డి , ఎంపీఓ శ్రీలత
మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, సర్వ సభ్య సమావేశాల్లో చేసిన తీర్మానాలు తదితర అంశాల గురించి వివరించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు , ఈజీఎస్ సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. నాలుగు ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్‌లు ఈ ప్రోగ్రామ్‌ల అప్లికేషన్ స్థితిని గురించి వివరించారు. పారిశుద్ధ్యం , తాగునీరు , గ్రామ పంచాయతీలలో అవసరమైన సేవల లభ్యత , నిర్వహణపై దృష్టి సారించాలని సూచించారు. గ్రామ పంచాయతీలలోని ఆస్తులను సక్రమంగా నిర్వహించేలా చూసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం ప్రాజెక్ట్‌ల పురోగతి , ప్రణాళిక గురించి చర్చించారు. ప్లాంటేషన్ , నర్సరీల నిర్వహణ, కొత్త పనుల ప్రారంభోత్సవం, ప్రణాళికా ప్రక్రియలు గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది

- పల్లె గోపాల్ గౌడ్ తండ్రి స్మారకార్థంగా టోర్నమెంట్
- టోర్నీని విజయవంతం చేయాలని పిలుపు
- పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:

ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుందని, పోటీల్లో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని ఆదిభట్ల కోఆప్షన్ సభ్యుడు పల్లె గోపాల్ గౌడ్ అన్నారు. ఆదివారం ఏపిఎల్ 8 క్రికెట్ టోర్నమెంట్ ను మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి తో కలిసి పల్లె గోపాల్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన తండ్రి స్మారకార్థం గా ఈ టోర్నీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. క్రీడలతో నాయకత్వ లక్షణాలు ఏర్పడుతాయని అన్నారు. క్రీడాకారులు క్రీడ స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. విద్య అనేది మనిషికి జ్ఞానాన్ని ఇచ్చి ఎలా మెరుగు పరుస్తుందో అదే విధంగా క్రీడలు కూడా మన జీవితానికి ఎన్నో పాఠాలు నేర్పిస్తాయన్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా మనలో భాగస్వామ్యం అయినప్పుడు పరిపూర్ణత గల మనిషిగా అభివృద్ధి చెందుతారన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోరే కళమ్మ జంగయ్య , మాజీ సర్పంచ్ ఈసీ శేఖర్ గౌడ్ , పాండు రంగారెడ్డి,సాంబయ్య గౌడ్ పాల్గొన్నారు.



## బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యం

- డయల్ 100, డ్రగ్స్, షీ టీమ్స్, సోషల్ మీడియాపై విద్యార్థులకు అవగాహన
- ఇంస్టాగ్రామ్ , ఫేస్ బుక్ , వాట్సాప్ వంటి యాప్స్ తో అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలి
- కార్యక్రమంలో పాల్గొన్న ఏసిపి రాజు

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:

బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమని ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు పేర్కొన్నారు. ఆదిభట్ల మున్సిపాలిటీ మంగళపల్లిలో ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం డయల్ 100, డ్రగ్స్, షీ టీమ్స్ , సోషల్ మీడియాలపై హాస్టల్ లో ఉండే విద్యార్థినులకు , మహిళలకు అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ విద్యార్థులందరికీ 100 నెంబర్‌పై అవగాహన ఉండాలన్నారు. ర్యాగింగ్, టీజింగ్ అని ఎవరైనా వేధిస్తే వెంటనే సమాచారం అందించాలన్నారు. బాలికలందరూ ఆత్మస్థైర్యంతో ఉండాలని, నేరం జరిగినప్పుడు మహిళలు భయపడకుండా నేరుగా డయల్ 100 కు ఫోన్ చేసి సంఘటన స్థలం వద్ద జరిగిన విషయాన్ని ధైర్యంగా చెప్పాలన్నారు. ఆకతాయిలు కళాశాలలో , బయట ఎక్కడైన బాలికలను భయాందోళనలకు గురిచేసినా, వేధించినా, ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 100,1930 సైబర్, 87126 62111 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల ప్రవర్తనపై కూడా దృష్టి సారించాలన్నారు. క్రమశిక్షణతో ఉండేలా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అంతర్జాలం వాడుతున్న యాప్స్ ఇంస్టాగ్రామ్ , ఫేస్ బుక్ , వాట్సాప్ వంటి యాప్స్ పై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. సోషల్ మీడియాలో ఫ్రెండ్ రిక్వెస్ట్ లు, ఫాలోవర్స్ రూపంలో తెలియని వ్యక్తులు, తెలియని ఐడీలతో ఫాలో కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సంబంధించిన వీడియోలు , సైబర్ క్రైమ్ పై హాజరైన విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ మధు, ఎస్సై రామకృష్ణ, శిరీష తదితరులు పాల్గొన్నారు



## జర్నలిస్టుల విలువలను కాపాడండి

- బోర్ల వద్ద జర్నలిస్టుల పేర్లు చెప్పే వారిపై చర్యలు తీసుకోవాలి
- వత్తాసు పలుకుతున్న రెవిన్యూ సిబ్బందిపై దృష్టి పెట్టండి
- తహసిల్దార్ కు వినతి పత్రం అందించిన కూకట్పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు

కూకట్ పల్లి,విశాలభారతి:

జర్నలిస్టుల విలువలు దిగజార్చే విధంగా వ్యవహారిస్తున్న వారి పట్ల చర్యలు తీసుకోవాలని కూకట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రతినిధి బృందం మండల తహసీల్దార్ కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం కేపీహెచ్బీ కాలనీలోని మండల తహసిల్దార్ స్వామి నాయక్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులు మాట్లాడుతూ బోర్లు వేసే దగ్గర కొందరు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. జర్నలిస్టుల పేరుతో సామాన్యులను బెదిరించడమే కాకుండా ఉన్నతాధికారులకు కూడా ఫోన్లు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిసింది. ఇది సరైన చర్యలు కావనివారు ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల పేరు చెప్పుకొని బెదిరింపులకు పాల్పడుతున్న వారికి కొందరు రెవెన్యూ సిబ్బంది కూడా వత్తాసు పలుకుతున్నారని ఫిర్యాదు చేశారు. సామాన్యులను ఇబ్బందుల గురిచేయడంలో జర్నలిస్టుల ముసుగులో ఉన్నవారికి వత్తాసు పలుకుతున్న రెవిన్యూ సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నానాటికి దిగజారిపోతున్న జర్నలిస్టుల విలువలను కాపాడటంలో మండల మేజిస్ట్రేట్ గా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అడ్డదిడ్డంగా ఫోన్లు చేస్తూ ఇబ్బందుల గురి చేస్తున్న వారిపై కూడా కేసులు నమోదు చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన తహసిల్దార్ స్వామి నాయక్ జర్నలిస్టుల సంఘాలు తీసుకుని నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కొందరు చేస్తున్న తప్పుడు పనుల తో నిజమైన జర్నలిస్టులకు విలువ లేకుండా పోతుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. జర్నలిస్టులు అందరు కలిసి తీసుకున్న నిర్ణయం మంచి పరిణామాలకు దారి తీస్తుందన్నారు. అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నటువంటి తమ సిబ్బంది పై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, సంఘం రాష్ట్ర నాయకులు దయసాగర్, నిమ్మల శ్రీనివాస్, లక్ష్మణ్ కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎం ఏ కరీం, జర్నలిస్టుల సంఘం నాయకులు దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గంగరాజు, చంద్ర, సాద మహేష్, మాణిక్య రెడ్డి, నాగరాజు, హరిబాబు, సాగర్ రెడ్డి, హరి, పవన్, సోమి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి

ఆమనగల్లు, విశాలభారతి:

మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో శ్రీ అలివేలు మంగా సమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానములో ఫిబ్రవరి 02 నుంచి 06వ తేదీ వరకు నిర్వహించనున్న అలివేలు మంగా సమేత వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం అయన నివాసంలో శెట్టిపల్లి మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం పత్రికలు అందజేసి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ.. వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను రాజకీయాలకు అతీతంగా వైభవంగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సింగిని శ్రీనివాస్, ఎగిరిశెట్టి బుచ్చయ్య, జెల్ల జంగయ్య గౌడ్, గుల్లకుంట రవి, కోట్ల నరేష్, బొడ్డు వంశి, జవ్వాజి వెంకటేష్, మత్తోజు జంగాచారి తదితరులు పాల్గొన్నారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
28.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## అక్రమ రవాణాను అరికట్టండి

**తాసిల్దార్ కి వినతి పత్రం అందజేత**

**టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి**



వాజేడు, విశాలభారతి:

మండల పరిధి గ్రామాల్లో చింతూరు పంచాయతీ భీమారం గ్రామంలో గోదావరి నుండి ఇసుకను రవాణా చేసుకోవడం కోసం సంబంధిత గుతందారులు రోడ్డు రవాణా కోసం మొరం మట్టి రవాణా అక్రమంగా తరలిస్తున్నారు. ఎటువంటి ప్రభుత్వ అధికారుల అనుమతి లేకుండా తరలిస్తున్న మట్టి అక్రమ రవాణా దారులపై చర్య తీసుకోవాలని టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి మండల తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు.



## జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా వెంపటి వెంకటేశ్వరరావు

సూర్యాపేట, విశాలభారతి:

జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా వెంపటి వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం హుజూర్ నగర్ లో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు నామినేషన్ల ప్రక్రియ నిర్వహించారు. ఈ నామినేషన్ల ప్రక్రియ తాజా మాజీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి శెట్టి శ్రీనివాస్ పర్యవేక్షణ లో ప్రస్తుత అధ్యక్షులు మా శెట్టి అనంతరాములు అధ్యక్షతన నామినేషన్ల ప్రక్రియ నిర్వహించగా జిల్లా అధ్యక్షులుగా ఎవరు ముందుకు రాక పోవడంతో వెంపటి వెంకటేశ్వరరావు ఒక్కరే నామినేషన్ వేయడంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. ఫిబ్రవరి 2 వరకు ఉండడంతో అధికారికంగా ప్రకటించనున్నారు. అనంతరం మిగతా కమిటీని ఎన్నుకొని ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుపనున్నారు.





## కాంగ్రెస్ నాయకులను కలిసిన భీమ్‌గల్ సర్వసమాజ్ అభివృద్ధి కమిటీ

బాల్కొండ,విశాలభారతి:

భీమ్‌గల్ సర్వసమాజ్ అభివృద్ధి కమిటీ కార్యవర్గం ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన సర్వసమాజ్ అభివృద్ధి కమిటీ సభ్యులు మాజీ మంత్రి,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ని శాలువాతో సత్కరించి,మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా భీమ్‌గల్ పట్టణంలో సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్తే కచ్చితంగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నీలం రవి,ఉపాధ్యక్షుడు మోహన్, క్యాషియర్ హరీష్, రైటర్ నవీన్,సలహాదారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## దశదినకర్మలో పాల్గొన్న ప్రముఖులు

మునుగోడు, విశాలభారతి:

బిఆర్ఎస్ యువజన నాయకుడు పగిళ్ల రాము నాయనమ్మ పగిళ్ల యాదమ్మ దశదిన కర్మకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు సోమవారం పులిపలుపుల లో పగిళ్ల రాము నివాసంలో యాదమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు మందుల సత్యం, మండల కార్యదర్శి పగిళ్ల సతీష్ , బి ఆర్ఎస్ నాయకులు మదనబోయిన పరమేష్, జీడిమెట్ల జలంధర్, మారగోని అంజయ్య, దోటి కర్ణాకర్ , బంగారు రవి, ఓరుగంటి శంకర్, కందుల రాజు, బోయపర్తి సురేందర్, సింగం సైదులు, కందుల లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ విగ్రహా ప్రతిష్టాపన

కొడకండ్ల, విశాలభారతి:


ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, ఇన్చార్జి ఝాన్సీ, రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం కొడకండ్ల మండల కేంద్రంలో బ్లాక్ ఆఫీస్ చౌరస్తాలో దళితరత్న అందె యాకయ్య ఆధ్వర్యంలో డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దావత్ సురేష్ నాయక్, వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు బహుజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రైతు ధర్నాను విజయవంతం చేయాలి

మునుగోడు, విశాలభారతి:

నల్లగొండ జిల్లా జరిగే రైతు ధర్నాను విజయవంతం చేయాలని బి ఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు మందుల సత్యం అన్నారు. ధర్నా విజయవంతం చేయాలని కోరుతూ మండల పార్టీ ఉపాధ్యక్షులు మందుల సత్యం ఆదేశం మేరకు విలేకరుల సమావేశంలో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ ధర్నా కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షుడు కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని అన్నారు. మండలంలోని రైతులు ప్రజలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి పగిళ్ల సతీష్ బిఆర్ఎస్ నాయకులు మదనబోయిన పరమేష్, జీడిమెట్ల జలంధర్, మారగోని అంజయ్య, దోటి కరుణాకర్, బంగారు రవి, ఓరుగంటి శంకర్, కందుల రాజు, బోయపర్తి సురేందర్, సింగం సైదులు, కందుల లింగస్వామి, పాల్గొన్నారు.



## ఉత్తమ సేవా అధికారులకు సన్మానం

బాల్కొండ, విశాలభారతి:

జిల్లాలో ఉత్తమ సేవా పురస్కారం పొందిన అధికారులను భీమ్‌గల్ మండల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది సన్మానించారు. నిజామాబాద్ జిల్లాలో ఉత్తమ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా భీమ్‌గల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగుల సంతోష్ కుమార్,మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ గా ప్రిన్స్ లకు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. ఉత్తమ సేవా పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చేతులు మీదుగా వారు అందుకున్నారు.ఈ సందర్భంగా మండల పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ సిబ్బంది వారిని శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు.వారితో పాటు అతిథిగా హాజరైన డిఎల్పిఓ శివకృష్ణని కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో జావిద్, ఏపీఓ నర్సయ్య, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.




## ఎస్ఐ యాదయ్యకు సన్మానం

ఆమనగల్లు, విశాలభారతి :

ప్రజలతో మమేకమవుతూ బాధ్యతతో పని చేసి ప్రజల మన్ననలు పొందాలని, పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం, గుర్రం కేశవులు తెలిపారు. ఆమనగల్లు పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న యాదయ్యకు ఎస్ఐగా ప్రమోషన్ రావడం చాలా సంతోషకరంగా ఉందని వారు అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో ఆయనను స్థానిక నాయకులతో కలిసి పూలమాల శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూపం వెంకట్ రెడ్డి, గాజుల శ్రీనివాస్, సింగిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ బోడుప్పల్ పోచారం ప్రత్యేక అధికారిగా ఎస్. శ్రీనివాస్ రెడ్డి

మేడిపల్లి,విశాలభారతి:



పీర్జాదిగూడ బోడుప్పల్ జంట కార్పొరేషన్లతో పాటు పోచారం పురపాలక సంఘానికి ప్రత్యేక అధికారిగా మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. మున్సిపాలిటీల పాలకవర్గం పదవీకాలం ముగియడంతో స్థానిక పరిపాలనలో అంతరాయాలు లేకుండా ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు శ్రీనివాస్ రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు



## వంట ఉండొద్దు అంటున్నారు సార్ ..

## మాకు న్యాయం చేయండి..

- సిఐటియు ఆధ్వర్యంలో ఎంఈఓకు వినతి

మునుగోడు విశాలభారతి:

18 సంవత్సరాలుగా మండలంలోని కొంపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంట కార్మికులుగా పనిచేస్తున్న మమ్మల్ని కొంత ఉండొద్దు అంటున్నారు సార్ మాకు న్యాయం చేయండి అంటూ వంట కార్మికులు సోమవారం ఎంఈఓ కు సిఐటియు నాయకులతో కలిసి వినతి పత్రము అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా స్కూల్ స్టాఫ్ కు వారంలో 25 గుడ్లు అదనంగా పెట్టాలని డిమాండ్ చేశారు. కానీ గుడ్ల ధర పెరగడంతో పెట్టలేమన్నందుకు కుట్రపూరితంగా మమ్మల్ని తొలగించి కొత్తవారిని పెట్టుకుంటామని ప్రధానోపాధ్యాయులు, పిటి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఉంటా ఉండేందుకు పాఠశాల లోపటికి వెళ్లకుండా గేటు దాటి లోపటికి రావద్దని పోలీసులను బెట్టి బెదిరించడం ఎక్కడి న్యాయమని ప్రశ్నించారు. ఉన్నతాధికారులు విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు , వంట కార్మికులు బోయపర్తి సుజాత , బోయపర్తి అంజమ్మ , బోయపర్తి సుగుణమ్మ , నీరుడు రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## చెంగిచెర్ల మున్నూరు కాపు అధ్యక్షులుగా శ్రీకాంత్ పటేల్

మేడిపల్లి,విశాలభారతి:

చెంగిచెర్ల లో నూతనంగా మున్నూరు కాపు సంఘం కమిటీ ఏర్పాటు జరిగింది. కుల సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా అధ్యక్షులుగా పిల్లి శ్రీకాంత్ పటేల్ ను ప్రధాన కార్యదర్శిగా మాచర్ల శ్యాంసుందర్ పటేల్ ను కోశాధికారిగా దుంపల హరినాథ్ పటేల్ ను, గౌరవ సలహాదారులుగా సూర్య ప్రకాష్ రావు పటేల్ ను, సాయిబాబా పటేల్ (MDF, TPUS) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)ను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా పటేల్స్ రోట్టె సందీప్, చిర్యాల రమేష్, భాశెట్టి రామ్ చరణ్, జింగిలి శ్రీనివాస్, నూనె ప్రదీప్ సత్యనారాయణ, దానం కిరణ్ పంబి రాజేందర్, కొండ వెంకటేష్ , ఆకుల దుర్గాప్రసాద్, మిట్టపల్లి శ్రీనివాస్, అయినల రాంబాబు, పడాల భాస్కర్, రుకుమ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## క్రీడలు మానసిక శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి

- కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్ పల్లి,విశాలభారతి:

కూకట్పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో జరిగిన తెలంగాణ సీఎం వాలీబాల్ టోర్నమెంట్ ఉత్సవాలు ఘనంగా ముగిసాయి.తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వాలీబాల్ జట్టులతో ఆర్మీ కి చెందిన క్రీడాకారుల సైతం ఈ పోటీల్లో పాల్గొన్నారు. మూడు రోజులపాటు హోరాహోరీగా జరిగిన ఈ పోటీల్లో వైజాగ్ కి చెందిన జట్టు ప్రథమ బహుమతిని పొందింది. కూకట్పల్లి కాంగ్రెస్ నాయకుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయన్నారు తెలంగాణ ప్రభుత్వం విద్య తర్వాత క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఇలాంటి ఆటల పోటీలు జరగాలని ఆకాంక్షించారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

మంగళవారం,
28.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# భవన నిర్మాణంలో భూకంపాలను తట్టుకునే పరిజ్ఞానం

- **ఎన్ఐటీ పూర్వ డీన్ ప్రొఫెసర్ కట్టా వెంకటరమణ**

**పటాన్ చెరు,విశాలభారతి**

భూకంపాలను తట్టుకునేలా భవనాలను రూపొందించేందుకు అత్యాధునిక పరిజ్ఞానం, వినూత్న పద్ధతులు అందుబాటులో ఉన్నాయని ఎన్ఐటీ సూరత్కల్ మాజీ డీన్ (విద్య) ప్రొఫెసర్ కట్టా వెంకటరమణ చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'ఇంజనీరింగ్ భూకంప శాస్త్రం - గత భూకంపాల నుంచి నేర్చుకోవడం' అనే అంశంపై సోమవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. భూకంప నిరోధక భవన నిర్మాణ డిజైన్ కోసం బేస్ ఐసోలేషన్ టెక్నిక్, బ్రేసింగ్ సిస్టం వంటి పలు వినూత్న పద్ధతులు ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఎయిర్ బ్యాగ్ విధానంలో, భూకంపం వచ్చినప్పుడు భవనం కొద్దిగా పైకి లేచి, ప్రకంపనలు తగ్గిపోగానే యథాతథ స్థితికి వచ్చే అధునాతన సాంకేతిక పరిజ్ఞానం కూడా అందుబాటులో ఉందన్నారు. భూకంపాలు సహజంగా టెక్టోనిక్ ప్లేట్లు ఢీకొనడం వల్ల సంభవిస్తాయని, సీస్మోగ్రాఫ్ ద్వారా దాని తీవ్రతను కొలుస్తారని చెప్పారు. భూకంప సంఘటనలకు వ్యతిరేకంగా భద్రత, స్థితిస్థాపకతను పెంచడానికి అనుగుణంగా నిర్మాణాలను రూపొందించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు.

స్ట్రక్చరల్ ఇంజనీరింగ్, నిర్మాణ పద్ధతులు ప్రపంచ వ్యాప్తంగా గణనీయంగా అభివృద్ధి చెందాయని, అయితే అనేక భూకంప ప్రయోగాలు ఖరీదైనవి కావడంతో, అవి సంభవించినప్పుడు వివిధ దేశాల నిపుణులు క్షేత్ర ప్రయోగాల ద్వారా నష్టాన్ని అధ్యయనం చేయడమే గాక, డిజైన్ లోపాలను గుర్తించి, మెరుగైన ఇంజనీరింగ్ పద్ధతులను రూపొందిస్తారని వివరించారు. కుప్పకూలిపోకుండా ఊగగల, శక్తిని గ్రహించగల నిర్మాణాలను రూపొందించడం చాలా అవసరమని డాక్టర్ కట్టా స్పష్టీకరించారు. వంగే గుణము, ఉపబలం సూత్రాలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా, ప్రకృతి శక్తులను తట్టుకునే భవనాలను మనం సృష్టించవచ్చని, అందులో నివాసం ఉండేవారికి తగిన భద్రత కల్పించవచ్చని అన్నారు. కాన్పూర్ ఐఐటీ వెబ్ సైట్, నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఫర్ ఎర్త్ క్వేక్ ఇంజనీరింగ్ (ఎన్ఐసీఈఈ) వంటి వాటిని తరచూ సంప్రదించడం ద్వారా పలు ప్రాజెక్టులు, పరిశోధనలు చేపట్టే వీలుందంటూ ప్రొఫెసర్ వెంకటరమణ విద్యార్థులను ప్రోత్సహించారు. వారడిగిన పలు ప్రశ్నలకు జవాబులిచ్చారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ చేపూరి అఖిలేష్ అతిథిని విద్యార్థులకు పరిచయం చేసి, ఆయన విలువైన సమయాన్ని కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాజీ మంత్రి పద్మారావు గౌడ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరు,విశాలభారతి**



ఇటీవల అనారోగ్యానికి గురైన మాజీ మంత్రి, తెలంగాణ మాజీ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ శాసన సభ్యులు పద్మారావు గౌడ్ ను సికింద్రాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు. భగవంతుడి కృపతో..అతి త్వరగా కోలుకొని ప్రజా సేవలో పాల్గొనాలని ఆయన అభిలాషించారు.





# కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఖాజిపల్లి పాఠశాల

- **ఆధునిక సౌకర్యాలతో ఆధునాతన భవనం**
- **సామాజిక సేవలో పరిశ్రమలు మరింత చొరవ చూపాలి**
- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు(జిన్నారం)విశాలభారతి**

కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా కాజిపల్లి గ్రామంలో నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిలుస్తుందని.. గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదివే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండలం ఖాజిపల్లి గ్రామంలో కెమ్ టెక్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సౌజన్యంతో కోటి తొమ్మిది లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..అత్యాధునిక వసతులతో పాఠశాల నిర్మించడం పట్ల పరిశ్రమ యాజమాన్యాన్ని అభినందించారు. పరిశ్రమల యాజమాన్యాలు తమ పరిశ్రమల గ్రామాల పరిధిలో సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలని కోరారు. గ్రామంలోని ప్రతి విద్యార్థి నూతనంగా నిర్మించిన పాఠశాలలో విద్యను అభ్యసించేలా తల్లిదండ్రులు గ్రామ ప్రముఖులు బాధ్యతతో కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ లు సత్యనారాయణ, నరసింహా, మాజీ ఎంపిటిసి భార్గవ్, పరిశ్రమ ఎండి గుల్లపల్లి గోపికృష్ణ, సంస్థ హెచ్ఆర్ శ్రీనివాస్, గ్రామ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకి రేషన్ కార్డ్, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

- **జనసేన పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్**

**అడవిదేవులపల్లి, విశాలభారతి:**



అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలు అందజేయాలని,అధికార పార్టీ నేతలకు కాకుండా అర్హులైన నిరుపేదలకే అందేటట్టు చూడాలని జనసేన పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.అలాగే రైతులందరికీ రైతు బంధు ఇవ్వాలని,కౌలు రైతులకు ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా సంవత్సరానికి 12,000 ఇవ్వాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చెప్పినటువంటి ఆరు గ్యారంటీలు సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేసి ఆదుకోవాలని ఆయన అన్నారు.



# మరణంలో వీడని భార్యాభర్తల బంధం

- **భర్త మరణించిన గంటల వ్యవధిలోనే భార్య మృతి**
- **సామాజిక కార్యకర్త కర్నె రవి ఇంట విషాదం**

**మణుగూరు, విశాలభారతి:**

మూడుముళ్లు, ఏడడుగులతో ఏర్పడిన ఆ బంధం కాటికి చేరే వరకూ అలాగే సాగింది. అనారోగ్యంతో భర్త మృతి చెందిన గంటల వ్యవధిలో భార్య కూడా కన్నుమూసింది. ఈ విషాద ఘటన మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో జరిగింది. భార్యాభర్తల బంధం శాశ్వతం, వారిరువురు ఒకరికోసం ఒకరు బతకడమే జీవితం, ఇది నిజం అందుకు సజీవ సాక్ష్యం ఆ దంపతుల జీవితం వివరాల్లోకి వెళ్తే పగిడేరు గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త కర్నె రవి తండ్రి సోమయ్య అనారోగ్యంతో ఈనెల 24న మృతి చెందారు .కాగా, తన భర్త మరణాన్ని తట్టుకోలేని భార్య కర్నె నాగమ్మ గుండె ఆగిపోయింది. జీవితాంతం తోడు నీడగా ఉంటామని చేసిన పెళ్లి నాటి ప్రా మాణాన్ని పాటిస్తూ భర్త వెంటే పయనించింది ఆ ఇల్లాలు మృత్యువు లోను వారి బంధం విడిపోలేదు. సోమవారం భార్య నాగమ్మ గుండెపోటుతో మృతి చెందింది. గ్రామానికి చెందిన భార్య భర్తలు, సామాజిక కార్యకర్త రవి మాతృ మూర్తులు ఇద్దరు కొన్ని గంటల సమయంలోనే చనిపోవడంతో రవి ఇంట తీవ్ర విషాదం నెలకొంది.

# ఎటువంటి ఎంక్వయిరీకైనా సిద్ధం

- **వారి పని వేళలు వారిని పనిచేయమంటే తప్పు అవుతుందా?**
- **ఇలా అయితే ఏజెన్సీలో ఎలా సేవ చేస్తాం**
- **డాక్టర్ దుర్గాభవాని**

**పినపాక, విశాలభారతి:**



పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బందిని వేధిస్తున్నారని పినపాక వైద్యురాలుపై చర్యలు తీసుకోవాలని సిబ్బంది ధర్నాకు దిగారు. ఈ విషయముపై వైద్యాధికారిని వివరణ కోరగా ఎవరి పనివేళలో వారిని చేయమని చెబుతున్నామని ఎవరిని వ్యక్తిగతంగా దూషించడం లేదని డాక్టర్ దుర్గాభవాని విశాలభారతి పత్రికకు తెలియజేశారు. వారి సెలవులు వినియోగించుకోవడంపై ఎటువంటి ఆంక్షలు పెట్టలేదన్నారు. ఒకేసారి ఇద్దరు స్టాఫ్ నర్సులు సెలవులో ఉంటే ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించానన్నారు. సిబ్బందిని పనిచేయడం ఎలా తప్పవుతుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 24 గంటలు సేవా అందించడానికి వైద్య వృత్తి లోకి వచ్చామన్నారు. తాను ఏంటో తన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఎవరిని అడిగినా చెబుతారని ఎంక్వయిరీకి కూడా పూర్తిగా సిద్ధమని డాక్టర్ తెలియజేశారు. తన పని తాను చేయకుండా అడ్డుపడటం సరైన పద్ధతి కాదన్నారు. తన కాలికి గాయమై ప్రస్తుతం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఉన్నత అధికారుల ఎంక్వయిరీలో తనది తప్పని తెలిస్తే ఎటువంటి చర్యలకి అయినా సిద్ధమని డాక్టర్ తెలిపారు.

# జిల్లా ఉత్తమ అధ్యాపకుడికి ఘన సన్మానం

**నేరేడుచర్ల, విశాలభారతి:**



మండల కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపికైన మద్దిమడుగు సైదులును సోమవారం అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర వేడుకలలో సైదులు ఈ అవార్డుని కలెక్టర్ ఎస్పీ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ మాట్లాడుతూ చరిత్ర అధ్యాపకులు సైదులు విద్యార్థుల పట్ల, వృత్తిపట్ల ఎంతో నిబద్ధతతో,నిజాయితీగా పనిచేస్తూ మన్ననలు పొందారన్నారు. వారు చేసిన సేవలు నిమిత్తం జిల్లా యంత్రాంగము ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపిక చేయడం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రణతి, కేఎల్ఎన్ రావు, కే శ్రీనివాస్,వెంకన్న,సునీత,నరేందర్, అంజయ్య, గణేష్,నరసింహ చారి,ప్రసాదు,వీరు, అపర్ణ, వీరేష్ లైబ్రేరియన్ జానకి రామిరెడ్డి అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ చేసే అసత్య ప్రచారాలను తిప్పికొట్టండి

- **యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు సూరపరెడ్డి తరుణ్ రెడ్డి పిలుపు**

**మణుగూరు, విశాల భారతి:**

గత పదేళ్ళలో మీ బీఆర్ ఎస్ నాయకులు ఏం చేశారు గళ్ళ పట్టుకుని అడగండి అని యూత్ కాంగ్రెస్ పినపాక నియోజకవర్గ అధ్యక్షుడు సూరపరెడ్డి తరుణ్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రజా భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం నాడు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలను అమలు చేయడం చాలా సంతోషకరంగా ఉందని, ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేద ప్రజల రాజ్యం,వారి అభివృద్ధికి తగిన విధంగానే పరిపాలన ఉంటుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలు ఎక్కడ అభివృద్ధి చెందుతారో అని కడుపు మంటతో బిఆర్ఎస్ నాయకులు అసత్యప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.

పథకాల అమలు పై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఆరు గ్యారెంటీలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలను పినపాక నియోజకవర్గంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కృషి చేస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో పినపాక యూత్ కాంగ్రెస్ కార్యదర్శి లక్ష్మీ ప్రగతి , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సతీష్ , ధారా అశోక్ ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్ , చైతన్య నాయుడు , లిఖిత్, లతీఫ్ , ప్రవళిక, గొల్లపల్లి నరేష్ కుమార్ , కరుణ్ రెడ్డి , అజిత్ పాల్గొన్నారు.




# పిడిఎస్యు విలీన సభను జయప్రదం చేయండి

- **పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు పి మహేష్**

**సూర్యాపేట, విశాలభారతి:**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్థానిక చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు పి. మహేష్ మాట్లాడుతూ,గత కొంతకాలంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో విడివిడిగా పనిచేస్తున్న రెండు పీ.డీ.ఎస్.యూలు ఈనెల 28న ఖమ్మం అంబేద్కర్ భవన్ లో జరిగే విలీన సభ ద్వారా ఐక్యమవుతున్నాయని అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘ చరిత్రలో ఇదొక చారిత్రాత్మకమైన సందర్భం అన్నారు. ఈ ఐక్యత దేశంలో ఉన్న మరిన్ని విప్లవ విద్యార్థి సంఘాల ఐక్యతకు తోడ్పాటున అందిస్తుందన్నారని తెలిపారు. దీని ద్వారా దేశవ్యాప్తంగా బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మిస్తామన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020 ను తీసుకొచ్చి పేద విద్యార్థులకు ఉన్నత విద్య ను దూరం చేస్తుందన్నారు. దేశంలో నిరుద్యోగం,అవిద్య, అనారోగ్యం పెరిగిపోయిందని వాపోయారు. యూజీసీ నియమ నిబంధనలను తమకు అనుకూలంగా మార్చుకొని విశ్వవిద్యాలయాల్లో మతోన్మాద శక్తులకు నిలయాలుగా మార్చేందుకు కుట్రలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్, పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, నాయకులు, మహేష్,నవీన్, వినయ్, పవన్, శ్రీధర్,సాయి తదితరులు పాల్గొన్నారు.




# ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమం

- **ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం**

**సూర్యాపేట, విశాలభారతి:**

రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో సోమవారం పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం ఆధ్వర్యంలో సిగ్నల్ జంపింగ్ మరియు స్టాప్ లైన్ క్రాసింగ్ గురించి ఎన్ హెచ్ 65 సమీపంలో ఈనాడు జంక్షన్ వద్ద వాహన చోదకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ సిగ్నల్స్ జంపింగ్ మరియు స్టాఫ్ లైన్ క్లాసింగ్ వల్ల వాహనదారులు ఇబ్బందులకు గురవుతారని అన్నారు. కావున సిగ్నల్ జంపింగ్ అనేది లేకుండా సిగ్నల్ పాటిస్తూ స్టాప్ లైన్ క్రాసింగ్ కూడా చూసుకొని వెళ్లాలని వాహన చోదుకులకు ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహన చోదుకులు ఉన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
28.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




# ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరణ

- రంగారెడ్డి జిల్లాలో 12 మున్సిపాలిటీలకు మూడు కార్పొరేషన్లకు ప్రత్యేక అధికారుల నియామకం
- జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్

ఇబ్రహీంపట్నం,విశాలభారతి;

పాలక వర్గాల పదవీ కాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించారు. రంగారెడ్డి జిల్లాలో 12 మున్సిపాలిటీలకు, మూడు కార్పొరేషన్లకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగినది. ఆదిభట్ల, ఇబ్రహీంపట్నం, పెద్దఅంబర్ పేట్, షాద్ నగర్, తుర్కయంజాల్ మున్సిపాలిటీలకు, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లకు జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ప్రతిమా సింగ్ ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు అదనపు కలెక్టర్ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని తన ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టారు.

## సంక్షేమ పథకాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలి.

మాజీ కార్పొరేటర్ గుంటి కుమార్ స్వామి

సికింద్రాబాద్, విశాలభారతి:



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం అంద జేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి అన్నారు. సోమవారం విష్ణుపురిలో లేబర్ కార్డుల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలు ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు.

# పీర్జాదిగూడలో ఐదెండ్ల ఆదర్శ పాలన

- సభ్యులందరి సహకారంతో సమగ్రాభివృద్ధి.
- ప్రజలకు సేవచేసే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు... తొలి మేయర్ జక్క వెంకట్ రెడ్డి
- పాలక మండలి సభ్యులను సన్మానించిన కమీషనర్ త్రిలేశ్వర్ రావు

మేడిపల్లి,విశాలభారతి:



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్ గా భవిష్యత్ తరాలకు ఆదర్శ పాలన అందించామని జక్క వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో తొలి మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి,మధుసూదన్ రెడ్డి,దొంతిరి హరిశంకర్ రెడ్డి,కొ ఆప్షన్ సభ్యులు నాజియా జావీద్ ఖాన్ లను కమీషనర్ త్రిలేశ్వర్ రావు ఘనంగా షాలువాతో సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో పీర్జాదిగూడ నగర పాలక సంస్థ కు ప్రత్యేక స్థానం ఉండేలా బాధ్యతలు స్వీకరించిన నాడు రాజ్యాంగంపై చేసిన ప్రమాణం మేరకు నిజాయతీగా.. అవినీతికి ఆస్కారం లేకుండా సభ్యులందరి సహకారంతో పాలన చేశామన్నారు.పదవి చేపట్టిన మొదటి సంవత్సరంలో కోవిడ్ మహమ్మారి వ్యాపించడంతో నగర ప్రజలకు అండగా నిలిచి రెండు పర్యాయాలు కోవిడ్ ఐసోలేషన్ సెంటర్ ఏర్పాటు చేసి భరోసా కల్పించామన్నారు.నగరంలో ఎన్నడూ లేనివిధంగా వరదలు ముంచేత్తడంతో అనేక కాలానీలు నీట మునిగిన సందర్భంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పీర్జాదిగూడ,బోడుప్పల్ కార్పొరేషన్లకు ఎస్ఎన్డిపీ ద్వారా రూ.110 కోట్లను మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. పీర్జాదిగూడ కమాన్ నుండి పర్వాతాపూర్ వరకు 4లైన్ల రోడ్డు విస్తరణ కొరకు HMDA ద్వారా సుమారు రూ.26 కోట్ల నిధులను సమకూర్చుకొని నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయి.సుమారు రూ13.5కోట్లతో పీర్జాదిగూడ చెరువును మినీ ట్యాంక్ బండ్ మాదిరి అభివృద్ధి చేయడం ద్వారా నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించడం సంతోషాన్ని కలిగించిందన్నారు.నగరవాసుల దాహర్తిని తీర్చడం కొరకు గతంలో నిర్మించిన 40 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన ఓవర్ హెడ్ ట్యాంకులు, రిజర్వాయర్లకు అదనంగా సుమారు 90 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన నూతన రిజర్వాయర్లు,మంచి నీటి సరఫరా కొరకు నూతన పైప్ లైన్ నిర్మాణం చేపట్టడం ద్వారా భవిష్యత్లో నీటి సమస్యకు పరిష్కారం లభించనుంది.పేద,మధ్యతరగతి మహిళలు,నిరుద్యోగ యువతీయువకుల కోసం సెట్విన్ సెంటర్ ఏర్పాటుతో నైపుణ్య శిక్షణ పొంది మెరుగైన ఉద్యోగం,స్వయం ఉపాధి పొందుతున్నారన్నారు. రూ.7.5కోట్లతో సమీకృత శాకాహార,మాంసాహార మార్కెట్,స్వచ్ఛ పీర్జాదిగూడ నిర్మాణం లో భాగంగా ఐటీసీ సహకారంతో WoW కార్యక్రమంలో భాగంగా సుమారు రూ.4.5 కోట్లతో సమీకృత వ్యర్థాల శుద్దీకరణ పార్క్ ను అభివృద్ధి చేసి తడి,పొడి, హానికారక చెత్తను వేరుచేసి సంపద సృష్టించే విధంగా వినూత్న కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా సమీకృత హిందూ,ముస్లిం,క్రిస్టియన్ల వైకుంఠదామం అభివృద్ధిచేసి ఇతర నగరాలకు ఆదర్శంగా నిలిపామన్నారు. పార్కుల అభివృద్ధి,సిసి రోడ్లు,భూగర్భ డ్రైనేజి,మంచి నీటి సరఫరా,వీధి దీపాలు, సిసి కెమెరాలు,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,బస్తీ దవాఖానాలు,వీధికుక్కల నియంత్రణ కోసం అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ వంటి మెరుగైన మౌలిక సదుపాయలు కల్పించడంతో పాటు ప్రభుత్వం అందించిన ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర,జాతీయ స్థాయిలో ఉత్తమ నగర పాలక సంస్థగా అవార్డులు దక్కించుకోవడం ఆనందాన్ని కలిగించిందన్నారు. భవిష్యత్ తరాల పాలకులు ఆదర్శంగా ఉండాలనే సంకల్పంతో ఐదేళ్లు ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా.. సమన్వయంతో పాలన సాగించామన్నారు.ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్,మాజీ మంత్రులు కేటీఆర్,చామకూర మల్లారెడ్డి లకు కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్లోనూ.. ప్రజలకు సేవ చేసేందుకు సదా అందుబాటులో ఉంటామన్నారు.



# 'శ్రీసాయినగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నిక'

- 'నూతన అధ్యక్షుడిగా కామిశెట్టి రమేష్ ఎన్నిక'

తుర్కయంజాల్, విశాలభారతి:

తుర్కయంజాల్ మున్సిపాలిటీ 22వ వార్డు పరిధిలోని శ్రీసాయినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా కామిశెట్టి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా మునగపాటి మురళి, జనరల్ సెక్రటరీగా తన్నీరు నాగేశ్వరరావు, కోశాధికారిగా కోట్ల కీర్తి చంద్రశేఖర్‌రెడ్డి, కార్యదర్శిగా కె.కేశవులు, జాయింట్ సెక్రటరీలుగా కె.ప్రవీణ్‌కుమార్, బి.వెంకటేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎం.సంతోష్, టి.శివసాయి, గౌరవసలహాదారులుగా యార సురేష్‌రెడ్డి, ఎస్.రవీంద్రకుమార్, ఎ.రాములు, నవీన్‌రెడ్డి, రామాంజనేయులు ఎన్నికయ్యారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా వి.భరత్, మహిళా అధ్యక్షురాలిగా ఎస్.ప్రభావతి, ఉపాధ్యక్షులుగా నవీన్‌రెడ్డి, జి.శ్రీశైలం, జనరల్ సెక్రటరీగా ఎం.రాంప్రకాశ్, కార్యదర్శులుగా ఎం.సాయి, బి.దీక్షిత్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా టి.శివసాయి, జి.గణేష్, లింగయ్య, ఎ.నరహరిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం కృషి చేస్తుందన్నారు. మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా నూతన కమిటీ పనిచేస్తుందన్నారు.

# తలసీమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం

- పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సపాన దేవ్

పటాన్ చెరు,విశాలభారతి



తలసీమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లల కోసం శ్రీకృష్ణ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. రామచంద్రపురం పరిధిలోని అశోక్ నగర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మందుమూల సపాన దేవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తలసీమియా పిల్లల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనియమన్నారు. ఇలాంటి పిల్లల కోసం రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పటాన్ చెరు మాజీ జెడ్పిటిసి ఎం.జైపాల్ ముదిరాజ్, సిపిఐ రాష్ట్ర నాయకులు వి.ప్రకాష్ రావు, బాశెట్టి అశోక్, కంకర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం కేసు నమోదు

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:



యాచారం మండలంలోని నందివనపర్తి లో నివాసముండే జాపాల లక్ష్మయ్య (70) ఈ నెల 23 న ఇంట్లో గొడవపడి సాయంత్రం ఇంటి నుండి అదృశ్యమైన సంఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు , పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నందివనపర్తి గ్రామానికి చెందిన జాపాల లక్ష్మయ్య ఇదే నెల 23 న సాయంత్రం కుటుంబ సభ్యులతో గొడవపడి అదే రోజు రాత్రి ఇంట్లో నుండి ఎవ్వరికీ చెప్పకుండా బయటకు వెళ్ళిపోయాడు. ఉదయం అయిన ఇంటికి రాకపోవడంతో దీంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల బంధువుల దగ్గర వెతికారు. ఆచూకీ లభ్యం కాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. లక్ష్మయ్య ఆచూకీ తెలిసినవారు 91771 10855 ,90321 10855 ఈ నంబర్ లకు సమాచారం ఇవ్వాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



# కల్చర్ ప్రోగ్రాం స్టేజిని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే

కాప్రా, విశాలభారతి:

ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డలో గల జై జవాన్ కాలనీ మాజీ సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జై జవాన్ కాలనీ స్టేజ్ పార్క్ 2లో జరిగిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ సైనికులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు మాజీ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి జై జవాన్ కాలనీ అధ్యక్షుడు తిరుమలయ్య, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఎం ఏ కరీం, సహాయ కార్యదర్శి జి సి ఎన్ రావు కోశాధికారి రాజు , సాహెబ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష డప్పుల - వెయ్యి గొంతుకుల పోస్టర్ ఆవిష్కరణ

శాలిగౌరారం,విశాలభారతి:

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి న్యాయబద్ధమైన ఏబిసిడి ఉపకులాల న్యాయ వర్గీకరణకు మద్దతుగా ఫిబ్రవరి 7న హైదరాబాదులో ట్యాంక్ బండ్ పై నిర్వహించే లక్ష డప్పులు వెయ్యి గొంతుల సభ పోస్టర్ ను నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం పెర్కకొండారం గ్రామం లో దేవరకొండ మస్తాన్ ఆధ్వర్యంలో ఏపూరి సోమన్న ఆవిష్కరించారు. న్యాయమైన వర్గీకరణకు మద్దతుగా పెర్క కొండారం నుంచి హైదరాబాద్ ట్యాంక్బండ్ వరకు పాదయాత్ర కు ఏపూరి సోమన్న పాల్గొని మద్దతు తెలిపి పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఏపూరి సోమన్న మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ తో మాదిగలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని ఈ సభకు పెద్ద ఎత్తున మాదిగలు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ జానయ్య,దేవరకొండ హల్లయ్య, సాలయ్య, దేవరకొండ కృష్ణ లక్ష్మణ్, మేళ్ల సాంబయ్య,మాచర్ల యాదగిరి పాల్గొన్నారు.



# ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో గ్రాండ్ టెస్ట్

- బ్రోచర్ ను ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్

కోదాడ, విశాల భారతి:

కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు ఈనెల 30న కోదాడ పట్టణం లోని ఎమ్మెస్ కళాశాల ఆవరణలో గ్రాండ్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన గౌడ్ పేర్కొన్నారు. గ్రాండ్ టెస్ట్ కు సంబంధించి సోమవారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మీడియా సభ్యులతో కలిసి గ్రాండ్ టెస్ట్ బ్రోచర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచి కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు అభినందించారు. విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసేందుకు ఈ గ్రాండ్ టెస్ట్ దోహదపడుతుందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కోదాడ ,అనంతగిరి, మునగాల, నడిగూడెం, మోతే, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు ఈ విషయం తెలియజేసి విద్యార్థులను గ్రాండ్ టెస్ట్ కు హాజరయ్యేలా చూడాలని కోరారు. ఈ గ్రాండ్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి బహుమతి 5016, రెండవ బహుమతి 3,016, మూడవ బహుమతి 2016 అందజేయనున్నట్లుగా తెలిపారు. మరిన్ని వివరాలకు 9701415412 ఈ నెంబర్ ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి హరికిషన్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు, పూర్ణచంద్రరావు, లక్ష్మణ్, వెంకటనారాయణ, గోపాలకృష్ణ, నరేష్, సత్య రాజు, పవన్, నజీర్, రహీం, వీరబాబు, సైదులు రమేష్, మనీ పాల్గొన్నారు.



# పేద ప్రజల ప్రగతికై కాంగ్రెస్ పాటుపడుతుంది

- పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి

నూతనకల్, విశాలభారతి:

గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యమని పిఏసి ఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామాల అభివృద్ధితోపాటు గ్రామాలలో నివసిస్తున్న పేద ప్రజల ప్రగతికై నిరంతరం కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల లింగయ్య, కాంగ్రెస్ నాయకులు పిల్లలమర్రి అశోక్, రాచకొండ అయోధ్య, గంట నరేష్, గంట రామకృష్ణ, కరెడ్ల లక్ష్మయ్య, మహేష్, బాదావత్ రవి,మధుకర్, మధుసూదన్,మల్సూర్,వెంకన్న, బాపులాల్,అన్నమయ్య,ఇండ్ల ప్రసాద్,జ్యోతి,దూబ్లా,భీముడు, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వక్ లిస్టులో పవర్ స్టార్ డైరెక్టర్..



యంగ్ హీరో విశ్వక్ సేన్ బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం 'లైలా' అనే సినిమా విశ్వక్ చేస్తున్నాడు. ఈ సినిమా రిలీజ్ కు సిద్ధమైన విషయం తెలిసిందే. అయితే యంగ్ హీరోలలో అందరికంటే వేగంగా మూవీస్ చేస్తోన్న స్టార్ గా విశ్వక్ సేన్ ఉన్నాడు. తనకి సెట్ అయ్యే కథలని ఎంపిక చేసుకుంటూ విశ్వక్ సేన్ టాలెంటెడ్ దర్శకులకి అవకాశాలు ఇస్తున్నాడు. ప్రముఖ నిర్మాతలు కూడా విశ్వక్ సేన్ తో సినిమాలు చేయడానికి ముందుకొస్తున్నారు. ప్రస్తుతం విశ్వక్ సేన్ చేస్తోన్న 'లైలా' సినిమాలో అమ్మాయి గెటప్ లో కనిపిస్తున్నాడు. మ్యాకప్ మెన్ గా విశ్వక్ ఈ చిత్రంలో నటిస్తున్నాడు. ఇదిలా ఉంటే సాగర్ కె చంద్ర దర్శకత్వంలో ఒక సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మించబోతున్నారు. 'భీమ్లా నాయక్' మూవీ తర్వాత సాగర్ కె చంద్ర బెల్లంకొండ శ్రీనివాస్ తో టైసన్ నాయుడు మూవీ చేశారు. ఈ సినిమా రిలీజ్ కి సిద్ధం అవుతోంది. దీని తర్వాత విశ్వక్ సేన్ తో మూవీ స్టార్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. సినిమా సినిమాకి తన ఇమేజ్ ని పెంచుకుంటూ ముందుకి వెళ్తున్న విశ్వక్.. రొటీన్ కి భిన్నంగా ఉన్న కథలని ఎంపిక చేసుకుంటూ ఉన్నాడు. అలాగే డిఫరెంట్ కాన్సెప్ట్ లను టచ్ చేస్తున్నాడు.. అందుకే విశ్వక్ సేన్ తో మూవీస్ చేయడానికి యంగ్ డైరెక్టర్స్ కూడా మంచి కథలు సిద్ధం చేసుకొని అతనిని అప్రోచ్ అవుతున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో 'భీమ్లా నాయక్' మూవీ చేసిన తర్వాత సాగర్ కె చంద్ర ఇమేజ్ పెరిగింది. అయితే అతను కొంత గ్యాప్ తీసుకొని 'టైసన్ నాయుడు' మూవీ చేశాడు. ఈ సినిమా రిలీజ్ ఆలస్యం అవుతోంది. అయితే ఇప్పుడు విశ్వక్ సేన్ తో మూవీని ఒకే చేయించుకున్నాడు. ఇక ఈ సినిమా 'టైసన్ నాయుడు' రిలీజ్ తర్వాత స్టార్ట్ అవుతుందా లేదంటే ముందుగానే సెట్స్ పైకి వెళ్తుందా అనేది వేచి చూడాలి ఇదిలా ఉంటే మరో వైపు విశ్వక్ సేన్ చేసిన 'లైలా' టీజర్ రీసెంట్ గా రిలీజ్ అయ్యింది. దీనికి మంచి స్పందన వచ్చింది. ఫిబ్రవరి 14న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకి రానుంది. దీనిపైన విశ్వక్ సేన్ చాలా నమ్మకంతో ఉన్నారు. మరి సినిమా ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.




## తండేల్ ట్రైలర్ లాంచ్

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య సాయిపల్లవి కాంబోలో వస్తోన్న రొమాంటిక్ డ్రామా ప్రాజెక్ట్ తండేల్. చందూ మొండేటి డైరెక్ట్ చేస్తోన్న ఈ మూవీ ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. మేకర్స్ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక్కొక్క పాటలను విడుదల చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నారు.ఇక మూవీ లవర్స్, అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తండేల్ ట్రైలర్ అప్‌డేట్ అందించారు మేకర్స్. తండేల్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను వైజాగ్ శ్రీరామ పిక్చర్ ప్యాలెస్ (రామ టాకీస్ రోడ్) వద్ద నిర్వహించనున్నారు. జనవరి 28 సాయంత్రం 5 గంటల నుంచి ఈవెంట్ ఉండబోతుందని తెలియజేశారు మేకర్స్.2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న తండేల్ చిత్రాన్ని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి.



## సినిమాలు వదిలేస్తా..

వరుణ్‌సందేశ్, విజయ్‌శంకర్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న చిత్రం 'రాచరికం' . అప్సరా రాణి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సురేష్ లంకపల్లి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఫిబ్రవరి 1న గ్రాండ్‌గా విడుదలవుతోంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే లాంచ్ చేసిన ఈ మూవీ ట్రైలర్‌క మంచి స్పందన వస్తోంది. తాజా మేకర్స్ ప్రీ రిలీజ్ ఈవెంట్ ఏర్పాటు చేశారు.తాను సినిమాలు వదిలేయాలనుకున్నానంటూ కామెంట్ చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. ఈవెంట్‌లో అప్సర రాణి మాట్లాడుతూ.. రాచరికంలో ఇంత మంది పాత్రను ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. నాకు ఒకే రకమైన పాత్రలొస్తున్నాయని సినిమాలు వదిలేయాలనుకున్నా. ఆ టైంలోనే ఆ దేవుడు వీళ్లను నా దగ్గరకు పంపించాడు. విజయ్ శంకర్‌తో రాచరికం సినిమాలో నటించడం సంతోషంగా ఉందని చెప్పకొచ్చింది.


Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.